వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 118
పేజీలు : 08 | వెల: రూ.5/-
బుధవారం
జనవరి 29, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు చిత్తశుద్ధితో ఉన్నాం

ఎమ్మెల్యేల వెల్లడి



2లో..

# దినదిన గండం



- ప్రమాదకరంగా కూలీల ప్రయాణం
- మితిమీరిన వేగం.. పరిమితికి మించి ప్రయాణికులు
- ఏ క్షణం ఏమి జరుగుతుందో తెలియని అయోమయం
- 'కూలి'కోసం ప్రాణాలతో చెలగాటం
- పట్టించుకోని అధికారులు, పోలీసులు

పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు..అతి వేగం ప్రమాదాలకు కారణం..నిబంధనలు పాటించండి..క్షేమంగా ప్రయాణించండి అంటూ రవాణా శాఖ అధికారుల చేస్తున్న ప్రకటనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలను పక్కాగా అమలు చేయాల్సిన అధికారులు, పోలీసులు పెద్దగా పట్టించుకోక పోవడంతో ప్రయాణికుల బతుకులు గాలిలో దీపాలుగా మారుతున్నాయి. రెక్కాడితేకాని డొక్కాడని నిరుపేదలు కూలి పనుల కోసం నిత్యం వివిధ వాహనాల్లో చుట్టు పక్కల గ్రామాలకు ప్రయాణిస్తుంటారు. ఇదే వాహన దారులకు కలిసొస్తోంది. ఒక్కో ఆటోలో పది నుంచి పది హేను మందిని ఎక్కిస్తుండగా టాటా ఏస్ వాహనంలో అయితే 20మందికి పైగానే ప్రయాణిస్తున్నారు. అయితే కూలీలకోసం ఆటోలు, టాటా ఏస్ వాహనాలే కాకుండా గూడ్స్ క్యారియర్ లను కూడా వినియోగిస్తున్నారు. వీటిల్లో అయితే 20నుంచి 25 మంది కూలీలను ఒకే సారి తరలిస్తున్నారు. పొట్ట తిప్పలకోసం ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి వెళ్తున్న కూలీల బతుకులు దినదినగండంగా మారుతున్నాయి. అయితే ప్రభుత్వ నిబంధనలను పక్కాగా అమలు చేయాల్సిన వారు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడమే ప్రమాదాలకు కారణంగా మారుతోందన్న విమర్శలున్నాయి.

- వరంగల్ వాయిస్, రేగొండ

వివరాలు2లో..

## ఎజెండా 23 అంశాలు

- అభివృద్ధి పనులకు రూ.65.80 కోట్లు
- బల్దియా కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం
- ఎక్స్ ఆఫీషియో మెంబర్ గా కడియం కావ్య ప్రమాణ స్వీకారం
- పట్టణ రైతులకూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా : మంత్రి కొండా సురేఖ



8లో..



8లో..

## ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టాలి

- తెలంగాణ మీడియా పాలసీ ప్రకటించాలి
- ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం

## ఏనుమాముల మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రియాంక

- వైస్ చైర్మన్ గా బండి జనార్ధన్
- 18 మందితో పూర్తి స్థాయి కమిటీ



8లో..

# దినదినగండం

- ప్రమాదకరంగా కూలీల ప్రయాణం
- మితిమీరిన వేగం..
- పరిమితికి మించి ప్రయాణికులు
- ఏ క్షణం ఏమి జరుగుతుందో తెలియని అయోమయం
- 'కూలి'కోసం ప్రాణాలతో చెలగాటం
- పట్టించుకోని అధికారులు, పోలీసులు




**వరంగల్ వాయిస్, రేగొండ :** ప్రైవేటు వాహనదారులు లాభాపేక్షతో ఇష్టారాజ్యంగా ప్రయాణికులను ఎక్కిస్తుంటారు. పరిమితికి మించి ప్రయాణికులతో పాటు మితిమీరిన వేగంతో ప్రయాణం దినదినగండంగా మారింది. భూపాలపల్లి నియోజకవర్గంలోని ఉమ్మడి రేగొండ మండలంలో వివిధ ప్రాంతాల ప్రజలు, కూలీలు నిత్యం వందలాది మంది వ్యవసాయ పనుల కోసం ఆటోల్లో ప్రయాణం చేస్తుంటారు. అయితే వారికి సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో ప్రమాదమని తెలిసినప్పటికీ కిక్కిరిసిన ఆటోలలోనే ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. బతుకు దెరువు కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి నిత్యం పట్టణాలకు, ఇతర ప్రాంతాలకు ఎంతోమంది కూలీలు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ప్రైవేటు వాహనదారులు నిబంధనలకు



నీళ్లొదిలి పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని వాహనాలను నడుపుతున్నారు. కూలికి వెళ్లిన వ్యక్తులు క్షేమంగా ఇంటికి చేరే వరకు ఆయా కుటుంబాల్లో ఆందోళనే నెలకొంటోంది. కష్టజీవుల ప్రాణాలతో చెలగాటమాడే వారిపై చర్యలు తీసుకునేవారు కరువవడంతో ఆటోవాళ్లదే ఇష్టారాజ్యంగా మారింది.

## తక్కువ సమయం.. ఎక్కువ లాభం..

కష్టజీవుల ప్రాణాలతో చెలగాటమాడే వారిపై చర్యలు తీసుకునేవారు కరువవడంతో ఆటోలు, టాటా మ్యాజిక్, టాటా ఏస్ వాహనదారులదే ఇష్టారాజ్యంగా మారింది. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించాలనే ఉద్దేశంతో ఆటో డ్రైవర్లు పరిమితికి మించిన ప్రయాణికులతో మితిమీరిన వేగంతో తీసుకెళుతున్నారు. డ్రైవర్ సీటు పక్కన ఎవరూ కూర్చోరాదన్న నిబంధన ఉన్నప్పటికీ అటు ఇద్దరు..ఇటు ఇద్దరు కూర్చోవడంతో డ్రైవర్ కు సీటు లేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీంతో డ్రైవర్ కాళ్లమీదనే బరువు పెట్టి ప్రమాదకరంగా వాహనాన్ని నడపాల్సి వస్తోంది. నిత్యం వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ వారి కంట్లో పడకుండా ప్రయాణాలను సాగిస్తున్నారు. వేగంగా ప్రయాణిస్తున్న వాహనం గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులపై మూలమలుపుల్లో బోర్లా పడటం, ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి ప్రమాదాలు జరగడం, అక్కడికక్కడే సర్దుబాటు చేసుకుని వెళుతుండటం సర్వసాధారణంగా మారిందన్న ఆరోపణలున్నాయి.

## నో లైసెన్స్..

అంతేకాక ఆటోలకు సరైన పత్రాలు లేకపోవడం, డ్రైవర్లకు లైసెన్సులు కూడా లేకపోవడంతో ప్రమాదాలకు గురైన వారికి బీమా కూడా అందటం లేదు. దీనికి తోడు కొంతమంది డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. మరికొంత మంది చిన్న వయస్సులోనే అవగాహన లేకుండా తెలిసీ, తెలియని డ్రైవింగ్ చేస్తూ, మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతూ వాహనాన్ని నియంత్రించలేక ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా వాహనాల రాకపోకలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రయాణంలో నిర్లక్ష్యం వద్దు

### కలెక్టర్ పి.ప్రావీణ్య



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** 'వేగంకన్నా ప్రాణం మిన్న' అనే విషయాన్ని ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలని హనుమకొండ కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. తనపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల గురించి ఆలోచించాలన్నారు. చిన్న పాటి నిర్లక్ష్యం కారణంగా ప్రతి ఏటా ఎన్నో కుటుంబాలు రోడ్డు ప్రమాదాల కారణంగా విలువైన ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో గ్రామీణ వాలంటీర్లకు, స్వయం సహాయక సంఘాలకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఒక్కరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతంతో పాటు గ్రామీణ ప్రజలలో ట్రాఫిక్ నిబంధనలు అవగాహన లోపం వలన తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవించడం జరుగుతుందన్నారు. వాటిని నివారించేందుకు గాను నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ట్రాన్స్ పోర్ట్, వరంగల్ పోలీస్ కమిషనర్ సహకారంతో ఈ నెల 17 నుంచి 31 వరకు రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి కలెక్టర్ కార్యాలయం నుంచి అదాలత్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా పరిధిలోని గ్రామీణ వాలంటీర్లకు, స్వయం సహాయక సంఘాలకు శిక్షణ ఇవ్వడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పూర్తి అవగాహన కల్పించేందుకు దోహదపడగలరని అభిలషించారు. ఈ సమావేశంలో ట్రాన్స్ పోర్ట్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ పుప్పాల శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ ముప్పాల శ్రీనివాస్, ఏపీడీ సుధీర్, జిల్లాట్రెజరీ అధికారి శ్రీనివాసరావు, సీఐ సీతారెడ్డి, నేషనల్ యూత్ అవార్డు గ్రహీత ఆకలపల్లి మధు, జేడీఎం శ్రీనివాస్, ఎస్సై రామారావు తదితరులు పాల్గొన్నారు.



## 600కేజీల ప్లాస్టిక్ కవర్ల సీజ్

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మునిసిపల్ కమిషనర్ నోముల రవీందర్ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు షాపుల్లో బుధవారం అధికారులు దాడులు నిర్వహించి 600 కేజీల ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేసి రూ.10 వేల జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని కిరాణా, వర్తక వ్యాపారులు, కూరగాయల వ్యాపారులు, నాన్ వెజ్ వ్యాపారులు, హోటల్ యజమానులు ప్లాస్టిక్ కవర్లు వినియోగించకుండా మునిసిపాలిటీకి సహకరించాలన్నారు. లేకుంటే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్ స్పెక్టర్ కరుణాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ క్రాంతి, హెల్త్ అసిస్టెంట్ శ్రీధర్ పాల్గొన్నారు.

# ఏనుమాముల మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రియాంక

- వైస్ చైర్మన్ గా బండి జనార్దన్
- 18 మందితో పూర్తి స్థాయి కమిటీ

**వరంగల్ వాయిస్, ఏనుమాముల :** ఆసియాలోనే అతి పెద్దదైన వరంగల్ ఏనుమాముల మార్కెట్ కమిటీని ప్రభుత్వం ప్రకటించింది. చైర్ పర్సన్ గా ఎర్ర ప్రియాంక, వైస్ చైర్మన్ గా బండి జనార్దన్ తో పాటు మొత్తం 18 మందితో పూర్తి స్థాయి కమిటీని నియామిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సభ్యులుగా గాదరబోయిన రవి, దనేకుల రాంబాబు, చల్లా వాసుదేవ రెడ్డి, గొడుగు భిక్షపతి, బాధవత్ నరసింహ నాయక్, ఆకుల రుద్రప్రసాద్, బొడ్డు ప్రదీప్ కుమార్, కత్తి సంపత్, ఎండీ సబీరా, అచ్చ నాగరాజు, దుగ్యాల గోపాల్ రావు, గజ్జెల శ్యామ్ సుందర్ తో పాటు జిల్లా మార్కెటింగ్ అధికారి, ఖిలా వరంగల్ పీఏసీఎస్ చైర్మన్, ఏడీఏ వరంగల్, గ్రేటర్ వరంగల మేయర్ ను నియమించారు. ఈ కమిటీ కాలపరిమితి రెండేళ్లు పాటు వుంటుంది.

## ప్రియాంకకు సన్మానం..

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ గా నియమితులైన ప్రియాంకతోపాటు ఆమె భర్త డాక్టర్ పులి అనిల్ కుమార్ ను నేషనల్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర, వరంగల్ జిల్లా నాయకులు బుధవారం కలిసి శాలువాతో సన్మానించి పూల బొకేను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ ఆర్ఎంపీ రాష్ట్ర అధ్యక్షులు, పల్లె దవఖాన మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ వల్లబోజు మోహన్ రావు, డాక్టర్ గుండా రవీందర్, డాక్టర్ మైదం రాజు, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# విజయపాల్ రెడ్డిని పరామర్శించిన ప్రవీణ్ కుమార్

**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి రేగూరి వెంకట్ రెడ్డి కొన్ని రోజుల క్రితం మృతి చెందగా బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, స్వేరో నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు చిత్తశుద్ధితో ఉన్నాం

### ఎమ్మెల్యేల వెల్లడి

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** గ్రేటర్ వరంగల్ పరిధిలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో చిత్తశుద్ధితో ఉన్నామని వర్ధన్నపేట, పరకాల ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం హనమకొండలో ఎమ్మెల్యేలను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (హెచ్ 143) ఆధ్వర్యంలో కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో, ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచనలతో వరంగల్ నగర జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కానీ సుప్రీం కోర్టు తీర్పుతో ఒక్కసారిగా ప్రక్రియ నిలిచిపోయిందని వాపోయారు. సుప్రీం కోర్టు తీర్పు ఉన్నప్పటికీ మరో రూపంలో జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాస్కపురి సుధాకర్, అర్షం రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు చింతల సత్యనారాయణ, సీరిమల్ల సదానందం, గోకారపు శ్యామ్, బొడిగే శ్రీనివాస్, దొమ్మటి శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శులు బత్తిని రాజేందర్, బొమ్మగాని ఆదర్శ గౌడ్, పొడిశెట్టి కర్నాకర్ ఎమ్మెల్యేలను కలసిన వారిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులను శాలువాలతో సత్కరించారు.

# బాల వికాస సేవలు అభినందనీయం

- ప్రజల సమష్టి కృషితోనే సమాజాభివృద్ధి
- ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని




**వరంగల్ వాయిస్, కాజీపేట :** మహిళలను చైతన్యమంతులను చేయడంలో బాల వికాస కేంద్రం ముందుంటుందని, మహిళల ఆర్థికాభివృద్ధికి సంస్థ నిర్వాహకులు కృషిచేయడం అభినందనీయమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. బుధవారం ఫాతిమా నగర్, బాలవికాస కేంద్రంలో నిర్వహించిన బాలవికాస రాష్ట్ర స్థాయి మహిళా సభకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ బాలవికాస కేంద్రం మహిళల అభివృద్ధి కొరకు పాటుపడుతుందన్నారు. ఎక్కడైతే మహిళలు చైతన్యవంతులుగా ఉంటారో అక్కడే అభివృద్ధి ఉంటుందని తెలిపారు. మహిళా సాధికారత అనేది విద్య, ఆర్థిక స్థితిగతి పైన ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా బాల వికాస సంస్థ తన సేవలను మరింత విస్తృతం చేయాలని ఎంపీ పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బాలవికాస సంస్థ ద్వారా చాలా మంది మహిళలు స్వయం ప్రాతిపదికన జీవిస్తున్నారని, మహిళల అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహిళలకు మహాలక్ష్మి పథకం, ఇందిరా మహిళ శక్తి క్యాంటిన్ లు లాంటి మహిళా సాధికారత కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. మహిళంటే పోరాటాల పురిటి గడ్డ వరంగల్ రాణి రుద్రమదేవి గుర్తుకు వస్తుందన్నారు. జిల్లాలో పాలన అధికారులలో మహిళలే అధికంగా ఉన్నారని తెలిపారు. బాల వికాస వ్యవస్థాపకురాలు బాల తెరిసా జింగ్రాస్ కెనడా నుంచి ఆన్ లైన్ లో మాట్లాడుతూ బాలవికాస ఒక గొప్ప లక్ష్యంతో మహిళా సాధికారత కార్యక్రమాన్ని 32 ఏళ్ల క్రితం ఏర్పాటు చేశామన్నారు. బాలవికాస ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సంగారెడ్డి శౌరీ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ మహిళను లక్షాధికారిలుగా, మహారాణులుగా మార్చడమే బాలవికాస ప్రధాన లక్ష్యమమన్నారు. అడిషనల్ డీఆర్డీఏ సుధీర్ మాట్లాడుతూ మహిళా వికాసానికి బాలవికాస చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం అనిల్, డీఎంఎం రజిత, జనవికాస అధ్యక్షుడు లూర్ధు మర్రి రెడ్డి, బోర్డు మెంబర్ డాక్టర్ హరీష్, డైరెక్టర్లు రాహుల్, సునీతా రెడ్డి, మేనేజర్లు ప్రతాప్ రెడ్డి, ప్రాన్సిన్ రెడ్డి, తిరుపతి, మంజుల, శోభా, శివరాం, మధుసూదన్ రెడ్డి, మోసస్, విజేందర్, బాల వికాస సిబ్బంది పాల్గొన్నారు.






# ట్రాఫిక్ కానిస్టేబుల్ ను అభినందించిన సీఐ రామకృష్ణ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పి.రమేష్ విధుల్లో భాగంగా వరంగల్ హనుమాన్ జంక్షన్ లో విధులు నిర్వహిస్తుండగా TS03ED4124 గ్లామర్ బండి అనుమానస్పదంగా కనిపించింది. దీంతో బండిని ఆపి అడ్రస్ తెలుసుకొని ఫోన్ చేశారు. దీంతో తాను బిల్లా అనిల్ అని, హసన్ పర్తి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందని వ్యక్తినని చెప్పి తన ఇంటి ముందు వెహికల్ పెట్టుకోగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తి తన బైక్ దొంగిలించారని తెలిపాడు. దీంతో ఆ వ్యక్తిని పిలిపించి వరంగల్ ట్రాఫిక్ పీఎస్ లో వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో సదరు బండి ఓనర్ కు బండి అప్పగించారు. ఈ కేసులో చురుకైన పాత్ర పోషించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ రమేష్ ను ట్రాఫిక్ సీఐ రామకృష్ణ అభినందించారు.

# 31న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కౌన్సిల్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం ఈనెల 31న ఉదయం 10గంటలకు వరంగల్ హంటర్ రోడ్డులోని ఐరన్ అండ్ సిమెంట్ మర్చంట్ అసోసియేషన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు తెలియజేశారు. సమాజంలో బీసీలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వివిధ రంగాలలో ఎదుర్కొంటున్న సమస్యలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలు, జనాభా ప్రాతిపదికన చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్ల పెంపు, బడ్జెట్ లో బీసీల అభివృద్ధికి, సంక్షేమానికి పెద్ద మొత్తంలో నిధులు, సంక్షేమ పథకాల అమలు తీరు తదితర అంశాలపై సమావేశంలో చర్చించి డిమాండ్ల సాధనకై తగిన కార్యాచరణను సమావేశంలో రూపొందించడం జరుగుతుందని వారు తెలిపారు. రాష్ట్ర సమితి సభ్యులు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సకాలంలో సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

# ముసిరికి కూపంగా సురేంద్రపురి కాలనీ

- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ సురేంద్రపురి కాలనీ మురికి కూపంగా మారింది. కాలనీలోని దేశాయి టవర్స్ ఎదురుగా చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. కాలనీలోని కొందరు వ్యక్తులు మున్సిపల్ చెత్త సేకరణ ఆటో వచ్చినప్పటికీ వాటిలో వేయకుండా కాలనీలోని ఖాళీ స్థలాలలో వేయడం మూలంగా ఇలాంటి పరిస్థితి





ఏర్పడుతుందని స్థానికులు చెబుతున్నారు. దీనికి తోడు నిర్మాణ వ్యర్థాలు కూడా తీసుకువచ్చి రోడ్లపై వేస్తున్నారు. దేశాయి టవర్స్ లో నివాసముండే వారు ఇలా చెత్తను ఖాళీ ప్లాట్లలో వేస్తున్నారని, దీంతో ఆచెత్తను కుక్కలు రోడ్లపైకి లాక్కొచ్చి చిందరవందరగా చేయడం మూలంగా స్థానిక ప్రజలు రోడ్లపై నడవలేని పరిస్థితి ఏర్పడుతోందని వారు వాపోతున్నారు. దీనిపై మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మందకృష్ణకు పద్మశ్రీ ప్రకటించడం హర్షనీయం




**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు భారత ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడం హర్షనీయమని ప్రముఖ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు. ఫిబ్రవరి 1న జనగామకు మందకృష్ణ మాదిగ వస్తున్నట్లు సుగుణాకర్ రాజు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాల పాటు అణగారిన జాతుల కోసం అరుపెరుగని పోరాటం చేసిన మందకృష్ణ మందకృష్ణ మాదిగను దళిత జాతి స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్ష డబ్బులు.. వెయ్యి గొంతుకల సభను విజయవంతం చేయాలని కోరుతూ జనగామ వ్యాప్తంగా ఉన్న దళిత జాతి ముద్దుబిడ్డలు ప్రతి ఒక్కరూ ఒక డబ్బు తీసుకొని సభకు వెళ్లి రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వర్గీకరణపై పాటను తయారుచేసి మందకృష్ణ చే విడుదల చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్లు సీహెచ్ రాజమౌళి, డాక్టర్ ఆదం తదితరులు పాల్గొన్నారు.

# పీపీ యూనిట్ ను పరిశీలించిన డీఐఓ డాక్టర్ ఐ.ప్రకాశ్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎంజీఎం హాస్పిటల్ అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ (పీ.పీ. యూనిట్)ను వ్యాక్సినేషన్ కేంద్రాన్ని వరంగల్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఐ.ప్రకాశ్ పరిశీలించారు. ఎంజీఎంలో వ్యాధి నిరోధక టీకాలు నిల్వ చేసే కోల్డ్ చైన్ సిస్టం, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్.ఐ.ప్రకాష్ మాట్లాడుతూ .ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని సిబ్బందికి తెలియజేశారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత పాటించాలని, సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరాల పట్ల ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని, చలి తీవ్రత ఎక్కువగా ఉందని, ఇలాంటి సమయంలో బయట తిరుగడం మంచిది కాదని తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విద్యాసాగర్, ఏఎన్ఎం లక్ష్మీబాయి, రామ రాజేష్ ఖన్నా పాల్గొన్నారు.

# రేగూరిని పరామర్శించిన నాగూర్ల



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి రేగూరి వెంకట్ రెడ్డి ఇటీవల మృతి చెందగా బుధవారం వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను తెలంగాణ రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఆయనతో పాటు అరె సంక్షేమ సంఘం నాయకులు జెండా రాజేష్, మారుడోజు రాంబాబు, కొడకాని నరసింగరావు, హింగే భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో సమస్యలు లేకుండా చూస్తాం

## ▪కలెక్టర్ రాహుల్ శర్మ



**వరంగల్ వాయిస్, గణపురం :** అన్ని పాఠశాలల్లో ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు కష్టపడి చదువుకొని మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం కలెక్టర్ గణపురం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వంటగదిలో వంట సామాగ్రిని విద్యార్థుల కోసం వండిన పదార్థాలను పరిశీలించారు. పాఠశాలలో నిలువ చేసిన వంట సామాగ్రిని తనిఖీ చేసి సరిపడా వస్తువులు ఉన్నాయా లేదా వంట కోసం ఉపయోగపడే సామాగ్రి అవసరం ఉందా అని ఎస్ఓ లావణ్యను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా చలికాలంలో అన్ని ఆశ్రమ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన గీజర్ లు పనిచేస్తున్నాయా లేదా దుప్పట్లు సరిపడా ఉన్నాయా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి పాఠశాల పరిస్థితిని తెలుసుకున్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో మరుగుదొడ్లు స్నానపు గదులు పాతబడి పోవడం వల్ల విద్యార్థినిలకు ఇబ్బంది ఎదురవుతుందని అదేవిధంగా లోవోల్టేజీ సమస్య ఉందని, మిషన్ భగీరథ నీరు రావడం లేదని ఎస్ఓ లావణ్య కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పాఠశాలలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. తమకు దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని, ఎప్పటికప్పుడు పాఠశాలలోని సమస్యలను తమ దృష్టికి తేవాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని డీఓను కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట డీఈఓ రాజేందర్, తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్, ఎంఆర్ఐ దేవేందర్, పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ల అప్పగింత



**వరంగల్ వాయిస్, మడికొండ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు పొగుట్టుకున్న సెల్ ఫోన్లను సీఐఆర్ పోర్టల్ ద్వారా బుధవారం రెండు మొబైల్ లను దుస్స జయకృష్ణ, శాద స్వప్నలకు మడికొండ సీఐ పి.కిషన్ ఆధ్వర్యంలో సబ్ ఇన్ స్పెక్టర్ రాజ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మడికొండ హెడ్ కానిస్టేబుల్ జయరాజు, సీఈఐర్ ఆపరేటర్ సంపత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాగరాజును కలిసిన ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్ పర్సన్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్ పర్సన్ గా నియమితులైన ఎర్ర ప్రియాంక–పులి అనిల్ బుధవారం సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, నోట్ బుక్స్ ను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు నూతన చైర్ పర్సన్ ఎర్ర ప్రియాంక –పులి అనిల్ కు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

# రిటైర్డ్ మున్సిపల్ జవాన్ కు నివాళి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 20 డివిజన్ లో మున్సిపల్ వర్క్ ఇన్ స్పెక్టర్ రాజు తాత రిటైర్డ్ మున్సిపల్ జవాన్ మొతలు మరణించగా వారి పార్థీవ దేహానికి బీఆర్ఎస్ పార్టీ 20వ డివిజన్ అధ్యక్షుడు ఇక్బాల్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిమ్మన గోపి, మంద రమేష్, జన్ను చిన్న, లింగయ్య పాల్గొన్నారు.

# ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఫోన్ కాల్స్

## మోసపోవద్దంటూ డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య సూచన

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వైద్య ఆరోగ్యశాఖలో రెగ్యులర్ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ రాత పరీక్ష రాసిన అభ్యర్థులకు ఎన్ హెచ్ఎం నుంచి మాట్లాడుతున్నామని ఫోన్ కాల్స్ వస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, ఇలాంటి ఫోన్ కాల్స్ ను నమ్మి మోసపోవద్దని హనుమకొండ డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య సూచించారు. ఈ విషయాన్ని రాష్ట్ర అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఇటీవల రాష్ట్రస్థాయిలో ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టుల పోస్టులకు రాత పరీక్ష నిర్వహించడం జరిగిందని, దీనిని ఆసరాగా చేసుకుని కొందరు ఇలాంటి ఫేక్ కాల్స్ చేస్తున్నారని తెలిపారు. దయచేసి ఎవరు కూడా వీటిని నమ్మి మోసపోవద్దని డాక్టర్ అప్పయ్య సూచించారు. ఇలాంటి కాల్స్ వచ్చినట్లయితే వారు తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేయాలని ఆయన సూచించారు.

# తాను చనిపోతూ.. ఇద్దరి అంధులకు చూపు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాజీపేట మండలంలోని మడికొండ గ్రామ నివాసి నెగ్గుల సాంబయ్య 70, గుండెపోటు నొప్పితో మరణించారు. కుటుంబ సభ్యులు భార్య రాజేశ్వరి, కుమారులు శ్రీనివాస్, సతీష్ కుమార్, సురేందర్, కూతురు రమాదేవి, పుట్టడు దుఃఖంతో ఉండి కూడా “”సమాజ హితం కోరి” నేత్రదానం చేయడానికి ముందుకు రాగా “ తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ “ ఆధ్వర్యంలో ప్రాంతీయ నేత్ర వైద్యశాల వరంగల్ నేత్ర సేకరణ టెక్నీషియన్ ప్రదీప్ ద్వారా నేత్ర కార్నియా సేకరణ నేత్రదానం చేశారు. సాంబయ్య నేత్రదానంతో ఇద్దరి అంధులకు చూపునిచ్చిన వారవుతరన్నారు. కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపి నేత్రదాన సర్టిఫికెట్ అందించారు. అందరం మరణానంతరం నేత్రదానం చేసి ఇద్దరి అంధులకు చూపు ఇద్దాం, నేత్ర వైద్య వైద్యకు తోడ్పడుదామని అసోసియేషన్ ప్రతినిధి కోన్ రెడ్డి మల్లారెడ్డి కోరారు. వివరాలకు 879054 8706, 99080 88011 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, అసోసియేషన్ రాష్ట్ర అడ్వైజర్ రవీందర్, అసోసియేషన్ వరంగల్ అధ్యక్షుడు మల్లారెడ్డి, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# సంతృప్తి తో కూడిన ఉద్యోగ విరమణ ఆనందదాయకం



**వరంగల్ వాయిస్, కేయూ :** “సంతృప్తి తో కూడిన ఉద్యోగ విరమణ ఆనందదాయకం” అని కాకతీయ విశ్వవిద్యాలయ ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య అన్నారు. విశ్వవిద్యాలయ డిప్యూటీ రిజిస్ట్రార్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి ఓ.సారయ్య జనవరి 31న ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా, విశ్వవిద్యాలయ గెజిటెడ్ ఉద్యోగుల సంఘ అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. సుజాత ఆధ్వర్యంలో, విశ్వవిద్యాలయ అతిది గృహంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగ విరమణతో ఉద్యోగి తన తదుపరి జీవితంలో మంచి ఆరోగ్య కరమైన జీవన విధానం, సానుకూల దృక్పథం, మంచి ఆహారపు అలవాట్లతో సుఖవంతమైన జీవన విధానం కొనసాగించాలని కోరారు. సారయ్య దంపతులను శాలువా, జ్ఞాపిక, బోకేతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో జి29 ఉద్యోగులు, గెజిటెడ్ ఉద్యోగుల పాల్గొన్నారు.

# ఉపాధి హామీ వేతనాలు చెల్లించాలి



**వరంగల్ వాయిస్, మల్హర్ :** ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్న మండలంలోని ఉపాధి హామి సిబ్బంది తమ మూడు నెలల జీతం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని బుధవారం మల్హర్ మండల ఎంపీడీఓ శ్యామ్ సుందర్ మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ హరీష్, ఉపాధి హామీ పథకం ఉద్యోగులు పాల్గొన్నారు.

# పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

## ◆గణపురం ఎస్సై రేఖ అశోక్



**వరంగల్ వాయిస్, గణపురం :** కష్టపడి చదివి పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని, విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గణపురం ఎస్సై రేఖ అశోక్ అన్నారు. తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ జన్మదినం సందర్భంగా కోట గుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కస్తూర్బా గాంధీ, ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో 50 మంది విద్యార్థులకు ప్యాడ్ లు, పెన్నులు ఇతర సామాగ్రిని ఎస్సై రేఖ అశోక్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ అనంతరం సాయి చైతన్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెరగాలని అందుకు విద్యార్థులు కష్టపడి చదవాలని ఈ సందర్భంగా సూచించారు. పదో తరగతి పరీక్షల్లో ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసేందుకు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ లావణ్య, ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కే.భరత్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్, కోటగుళ్లు పరిరక్షణ కమిటీ సభ్యుల బృందం పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ హైరిస్క్ ప్రెగ్నెన్సీ శిక్షణ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ హైదరాబాద్ ఆదేశాల ద్వారా ఆర్మాన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో సమీకృత అధిక ప్రమాద గర్భధారణ నిర్వహణ నియమాలపైన బుధవారం జిల్లాలోని 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఏఎన్ఎంలకు పట్టణంలోని పత్తిపాక రోడ్డులో గల స్థానిక ఐఎంఏ హల్ లో ఇంటిగ్రేటెడ్ హైరిస్క్ ప్రెగ్నెన్సీ శిక్షణ నిర్వహించారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో మాతా శిశు మరణాల రేటు తగ్గించడానికి తెలంగాణ ప్రభుత్వం వివిధ పథకాలు,కార్యక్రమాలను ప్రవేశ పెట్టిందని తెలిపారు. ఎంసీహెచ్ పోర్టల్ వంటివి సంస్థాగత ప్రసవాలను పెంచడానికి దోహదం చేసిందని, మాతృ మరణాలను తగ్గించగలిగామని పేర్కొంటూ దాదాపుగా 20 నుంచి 30 శాతం గర్భాలు అధిక ప్రమాద వర్గానికి చెందినవన్నారు. ఈ శిక్షణ క్షేత్రస్థాయిలో పనిచేసే ఆరోగ్య కార్యకర్తలు తమ విధినిర్వహణలో నైపుణ్యాలను పెంపొందించుకొని హైరిస్క్ గా ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి సూచనలు ,సలహాలు అందించుటకు దోహదం చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆర్మాన్ సంస్థ శిక్షకురాలు డాక్టర్ సౌజన్య, టెక్నీషియన్ ప్రసాద్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, పురుషోత్తం, అరుణ్ కుమార్ సౌమిత్, శ్రీనివాస్, రాజ్ కుమార్, ఉమాకర్, అరుణ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆరోగ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ బహిరంగ సభను విజయవంతం చేయండి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 4న జనగామ జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్కు వద్ద గల కామాక్షి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో సీపీఐ నాయకుడు తూడి రేణుబాబు ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న పాల్గొని మాట్లాడారు. ఫిబ్రవరి 4న జనగామ జిల్లా కేంద్రంలో సీపీఐ శతాబ్ది వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ గ్రౌండ్ నుంచి నెహ్రూ పార్క్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని అయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చినట్టుగా ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి, మండల నాయకులు గందె వెంకటేశ్వర్లు, జనిగల అంజయ్య, ముప్పిడి ఎల్లయ్య, తుడి శ్రీనివాస్, బాల్నే ఉదయ్, చాట్ల లక్ష్మి నర్సు, చిట్యాల ఉప్పలయ్య, పసుల దానియేలు, బాల్నే చరణ్, సురుగు రమేష్, బిర్రు నాగేష్, దైద దానియల్ తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్స్ ప్రీమియర్ లీగ్ 2025 ప్రారంభోత్సవం



**వరంగల్ వాయిస్, నిట్ వరంగల్ :** స్కాలర్స్ ప్రీమియర్ లీగ్ 2025 ను నిన్న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్ ) వరంగల్ ఇన్ స్టిట్యూట్ స్టేడియంలో బుధవారం ప్రొఫెసర్ బిద్యాధర్ సుభుదీ, డైరెక్టర్, నిట్ వరంగల్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బిద్యాధర్ సుభుదీ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని పరిశోధక విద్యార్థులు, స్టూడెంట్స్ ఆక్టివిటీ సెంటర్ (ఎస్ఏసీ), నిట్ వరంగల్ సంయుక్తంగా నిర్వహిస్తున్నారని మొత్తం పది జట్లుగా విభజించిన పరిశోధక విద్యార్థులు ఈ లీగ్‌లో పాల్గొననున్నారని తెలిపారు. ఈ టోర్నమెంట్ వచ్చే పది రోజుల పాటు కొనసాగనుందని "ఇన్‌స్టిట్యూట్ పరిశోధక విద్యార్థులు ఎస్ఏసీతో కలిసి గత 13 సంవత్సరాలుగా స్కాలర్స్ ప్రీమియర్ లీగ్‌ను నిర్వహిస్తుండటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులను, పాల్గొనే జట్లను అభినందిస్తున్నానని, పరిశోధన, విద్యకు తోడుగా ఫిట్‌నెస్ బలంగా ఉండటం చాలా ముఖ్యమన్నారు. అందరూ స్టే ఫిట్ , స్టే హెల్తీ అనే నినాదాన్ని పాటించి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరుకుంటున్నానని ప్రొఫెసర్ బిద్యాధర్ సుభుదీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ డి. శ్రీనివాసాచార్య (డీన్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్), ప్రొఫెసర్ పి.రవికుమార్ (సీనియర్ ప్రొఫెసర్ మరియు స్పోర్ట్స్ సెంటర్ హెడ్), ప్రొఫెసర్ ఎం.హీరాలాల్, డాక్టర్ పి.ప్రశాంత్ (సీనియర్ ఎస్ఏసీ అధికారి), డాక్టర్ డి.హరి (ఎస్ఏసీ అధికారి) వంటి హాజరయ్యారు.ఈ టోర్నమెంట్ సమన్వయకర్తలుగా పరిశోధక విద్యార్థులు బాలాజీ చౌహాన్ (మెకానికల్ ఇంజినీరింగ్), హరిప్రసాద్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్), కిషోర్ బాబు (మెకానికల్ ఇంజినీరింగ్), ఓలివ్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్), గణేశ గుగ్లోత్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్), భారత్ (సివిల్ ఇంజినీరింగ్) వ్యవహరిస్తున్నారని తెలిపారు.

# సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులుగా గాదె ప్రభాకర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 25 నుంచి 28 వరకు జరిగిన సీపీఎం తెలంగాణ నాల్గవ రాష్ట్ర మహాసభలలో హనుమకొండ జిల్లా కార్యదర్శిగా కొనసాగుతున్న గాదె ప్రభాకర్ రెడ్డిని రాష్ట్ర కమిటీ సభ్యులుగా మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రభాకర్ రెడ్డి సీపీఎంలో 1980లో పార్టీ సభ్యులుగా చేరారు. 1986 నుంచి 1991 వరకు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వివిధ హోదాల్లో కొనసాగి, విద్యార్థి ఉద్యమాల నుంచి రిలీవ్ అయ్యి.1988లో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులుగా ఉంటూ పూర్తి కాలం కార్యకర్తగా రావడం జరిగింది. 1993 నుంచి 2000 వరకు పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా, వరంగల్ నగర కమిటీ లో 2000 సంవత్సరం వరకు డీవైఎఫ్ఐ అధ్యక్షుడిగా పనిచేశారు. 2004 నుంచి 2020 వరకు సీఐటీయూ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా కొనసాగారు. హనుమకొండ జిల్లా ఏర్పడిన తరువాత జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా పనిచేశారు. హనుమకొండ జిల్లా ఏర్పడిన తరువాత 2021-22 వరకు సీఐటీయూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా, జిల్లాలు ఏర్పడిన తరువాత సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా కొనసాగుతూ 2024 డిసెంబర్ 14,15 తేదీల్లో జరిగిన జిల్లా మహ సభలో హనుమకొండ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. సంగారెడ్డి రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. హనుమకొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం, కార్మికులు వ్యవసాయ కూలీలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మతోన్మాదానికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమాలను రూపొందించి పోరాటాలను కొనసాగిస్తానని ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

# ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు మహేష్



**వరంగల్ వాయిస్, పరకాల :** రెండో విడత దళిత బంధు పథకం ద్వారా ఎంపికై గ్రౌండింగ్ అయి అలాగే అకౌంట్లలో ఉన్నటువంటి డబ్బులను, వివిధ జిల్లా కలెక్టర్ల అకౌంట్లలలో ఉన్న డబ్బులను వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే విధంగా అధికారులకు ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని దళిత బంధు సాధన సమితి పక్షాన స్వాగతిస్తున్నట్లు రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కోకిల మహేష్ తెలిపారు. గత 13 నెలలుగా ప్రభుత్వానికి తమ ఆకాంక్ష తెలిపే విధంగా శాంతియుత మార్గంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం ద్వారానే రాష్ట్ర ప్రభుత్వం దానిని గుర్తించి ప్రక్రియను ప్రారంభించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, రాష్ట్ర మంత్రి వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారు దర్శనాల సంజీవ, ఎనగందుల మొగిలి, పరకాల నియోజకవర్గం దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు ఏకు కార్తీక్, కోట ప్రమోద్ అన్వేష్, కోడెపాక భాస్కర్, తెలంగాణ మాదిగ జర్నలిస్టుల జిల్లా ప్రధాన కార్యదర్శి, కోడపాక రవీందర్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బీసీలమంతా ఒక్కటవుతున్నాం

## ఐలాపురం వేణుచారి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీసీ రాజకీయ యుద్ధబేరితో బీసీలమంతా ఒక్కటవుతున్నామని విశ్వబ్రాహ్మణ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఐలాపురం వేణుచారి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం వేణు చారి మాట్లాడుతూ యాచించి కాకుండా, శాసించి జనాభా దమాషా ప్రకారం రాజకీయాలతో పాటు, విద్య, ఉద్యోగాల్లో వాటా దక్కించుకుంటామన్నారు. ఫిబ్రవరి 2న హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీ రాజకీయ యుద్ధభేరి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. పార్టీలకు అతీతంగా విశ్వబ్రాహ్మణ జాతి బిడ్డలంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ల కోసం జరిగే పోరాటానికి సంఘం పూర్తి మద్దతు ఇస్తుందని ప్రకటించారు. ఈ మేరకు హనుమకొండ లష్కర్ బజార్‌లో సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీవైఏ హనుమకొండ అధ్యక్షులు నారాయణగిరి రాజు, పెద్దోజు వెంకటాచారి, కసువోజ్జుల సుదర్శన్, శ్రీరామోజు రవీందర్, రుద్రారపు కోటిలింగం, ప్రశాంత్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి, రాధలకు ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మాదిగలను, మాదిగ ఉప కులాలను ఏకం చేయడం కోసం లక్ష డప్పులు-వేల గొంతుల మహాకళా ప్రదర్శన చేపట్టిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తలపెట్టిన కళా మండలిలో నూతనంగా ఎంపికైన కరీంనగర్ జిల్లా మహిళా డప్పు కళాకారుల జిల్లా అధ్యక్షురాలు నక్క జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షురాలు డప్పు రాధలను మాజీ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్-స్వర్ణలు బుధవారం హుజురాబాద్ లోని తన నివాసానికి మర్యాద పూర్వకంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళామండలి జిల్లా అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ (ప్రభు) జిల్లా ఉపాధ్యక్షులు అంబాల శ్రీరామ్, హుజరాబాద్ నియోజకవర్గ అధ్యక్షురాలు ఆకినపల్లి శిరీష తదితరులు పాల్గొన్నారు.

6 WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
బుధవారం, జనవరి 29, 2025

# కమ్యూనిస్టులను అణిచివేసే దురాలోచనలో బీజేపీ

- అసమానతలు ఉన్నంత కాలం కమ్యూనిస్టులకు అంతం లేదు
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి
- హనుమకొండలో భారీ ప్రదర్శన, సభ

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కమ్యూనిస్టులను అంతం చేయాలనే దురాలోచన చేస్తున్నదని, ప్రజల పక్షాన నిత్యం పోరాటాలు నిర్వహించే కమ్యూనిస్టులకు అంతం లేదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం సీపీఐ వందేళ్ల వార్షికోత్సవాల సందర్భంగా హనుమకొండలోని ఏకశిలా పార్కు నుంచి సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కాకతీయ హరిత హోటల్ లో పార్టీ వందేళ్ల వార్షికోత్సవ సభను నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అద్యక్షతన జరిగిన ఈ సభకు చాడ వెంకట్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం నక్సలైట్ల పేరుతో ఎన్ కౌంటర్లు చేస్తూ కమ్యూనిస్టులను అంతం చేయాలని చూస్తున్నదని అది బీజేపీ వల్ల కాదన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన సీపీఐ పార్టీ అని నక్సలైట్లు మా సహచర సోదరులేనని, వారిని చంపడం దుర్మార్గమైన చర్య అని, ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం ఎన్కౌంటర్లను ఆపాలన్నారు.




సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నారు. పేదల కాలనీలలో మౌలిక వసతులు, రోడ్లు, కరెంటు, మంచినీళ్లు వచ్చేంతవరకు పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, మునగాల భిక్షపతి, బాషబోయిన సంతోష్, ఉట్కూరి రాములు, నకీర్త ఓదెలు, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, గోలి రాజిరెడ్డి, యేషబోయిన శ్రీనివాస్, జక్కు రాజు గౌడ్, వేల్పుల సారంగపాణి, కొట్టెపాక రవి, మాలోతు శంకర్ నాయక్, కామెర వెంకటరమణ, రాసమల్ల దీనా, బత్తిని సదానందం, నేదునూరి రాజమౌళి, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, ప్రణీత్ గౌడ్, వేల్పుల చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ నేతల చేరిక



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ హనుమకొండ 59 వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీకి చెందిన యూత్ నాయకుడు, జిల్లా మీడియా ఐటీ సెల్ చైర్మన్ కేతిడి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం హనుమకొండ క్యాంప్ ఆఫీస్ లో వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ చేరుతున్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తోందని, ఇది చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు లేని పోనీ కుంటి సాకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్, బీజేపీల నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో 59వ డివిజన్ యూత్ ప్రెసిడెంట్ మహమ్మద్ వసీం, ఖాలిద్, హుసేన్, యాదగిరి రాజు తదితరులు ఉన్నారు. మహమ్మద్ అంకుష్, కౌటిల్ రెడ్డి, రాప్రసేడ్, నల్ల సత్యనారాయణ, పల్లకొండ సతీష్, కోన శ్రీకర్ పాల్గొన్నారు.

## ఘనంగా ఖేల్ క్రీడోత్సవం




**వరంగల్ వాయిస్, జయశంకర్ భూపాలపల్లి :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఖేల్ క్రీడోత్సవాలకు ఘనంగా నిర్వహిస్తుంది. ఈ క్రీడోత్సవాలకు ముఖ్య అతిథిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణానికి బీఆర్ఎస్ యువజన నాయకులు సిరికొండ ప్రశాంత్ రాగా క్రీడాకారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. క్రీడలు శరీర ధృఢత్వానికి ఎంతో దోహదపడుతుందన్నారు. మానసిక ఉల్లసాన్ని ఎంతో మెరుగు పరుస్తాయని, ప్రతి ఒక్కరూ ఆటలు తప్పకుండా ఆడాలని సూచించారు. ఈ క్రీడలు పార్టీలకు అతీతంగా వారి అభిమాన పిలుపు మేరకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం వాలీ బాల్ క్రీడలు ప్రారంభించేందుకు టాస్ వేసి క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సిరికొండ అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దత్తక్షేత్రాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యేలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ములుగు రోడ్డులోని శ్రీ గణపతి సచ్చిదానంద దత్తక్షేత్రాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, భూపాలపల్లి శాసన సభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య దర్శించుకున్నారు. ఎంతో విశిష్టత కలిగిన దత్తక్షేత్రంలో శ్రీ గణపతి, శ్రీ మహా శివుడు, శ్రీ దత్తాత్రేయుడు, శ్రీ అనాఘా మహాలక్ష్మి, శ్రీ కార్యసిద్ధి హనుమాన్ లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ఆలయ ప్రత్యేకతను వివరించారు. ప్రతి అమావాస్య రోజున జరిగే పూజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు, సీనియర్ నాయకులు మార్క విజయ్, ఓరం సమ్మయ్య, పోలినేని లింగారావు, ఆలయ ట్రస్టీ చైర్మన్ వామన రావు, శివ రామ కృష్ణ ప్రసాద్, అర్జున్ రావు బెండల, ఏకంబరం, జూలూరి శ్రీనివాస్, యుగేందర్, విజేందర్, శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వంద విజయాల ఇస్రోకు వందనం

### కాంగ్రెస్ నేత శంతన్ రామరాజు




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** వంద విజయాల ఇస్రోకు వందనం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు అన్నారు. నేడు ఇస్రో ప్రయోగించిన రాకెట్ విజయవంతమైన దరిమిలా స్థానిక గాదె రుక్మారెడ్డి మెమోరియల్ పాఠశాలలలో సంబురాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు కమ్మగాని కృష్ణమూర్తి నిర్వహించిన ఈవేడుకల్లో శంతన్ రామరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి శంతన్ రామరాజు మాట్లాడుతూ ఈనాటి ఇస్రో విజయం దేశానికి గర్వకారణమన్నారు. ఇస్రో విజయాల స్ఫూర్తితో విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. గాదె రుక్మారెడ్డి పాఠశాల అంటేనే సక్సెస్ కు మారుపేరన్నారు. తక్కువ ఖర్చుతో బ్యాటరీ సైకిళ్లు, ఇతర వస్తువులు తయారుచేసి మానుకోటకు గర్వకారణంగా నిలిచిన విద్యార్థులను, ప్రోత్సహించిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రీనా గోపికృష్ణ, రజితా మాధవ్, గంగాధరి బాలరాజు, రఘు, హరిప్రసాద్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంధులకు నిత్యావసర వస్తువుల అందజేత



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అలయెన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ చైతన్య క్లబ్ లీడర్ తాటిపాముల స్రవంతి పుట్టినరోజు సందర్భంగా కొత్తవాడలోని లూయిస్ అంధుల పాఠశాలలో కేక్ కట్ చేసి నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా గవర్నర్ చిప్ప వెంకటేశ్వర్లు పాల్గొని పిల్లలకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిప్ప వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్రవంతి తన పుట్టిన రోజు వేడుకలను ఈ విధంగా చిన్నపిల్లల మధ్యలో చేసుకోవడం గొప్ప నిర్ణయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పెండెం మానస, మల్టిపుల్ కోర్డినేటర్ గజ్జెల ఓంకార లింగం శాస్త్రి, క్యాబినెట్ సెక్రటరీ పెంట కుమార్, మేర్లో టీమ్ మెంబర్ గాదె రాధిక, వరంగల్ క్లబ్ ప్రెసిడెంట్ దోమల నాగేందర్, క్లబ్ సభ్యులు మేరుగు సుజాత, ఏల మంజుల, అంకం సుమలత, ఆడెపు రాధ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడిగా కాడెం బాబు



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం డోర్నకల్ మండలాధ్యక్షుడిగా కాడెం బాబు, ప్రధాన కార్యదర్శిగా కాసం వెంకన్నను ఎన్నుకున్నామని జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిలా అధ్యక్షుడు బండారు వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా కాడెం బాబు మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి తమ వంతు సహాయ సహాకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## భూ చట్టాల్లో మార్పులు.. భూ భారతితో పరిష్కారం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** లిఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన భూ భారతి చట్టం, ఇతర భూ చట్టాలపై అవగాహన సదస్సులో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. సదస్సులో ప్రతినిధులు ప్రసంగించారు. శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి భూ భారతి చట్టం ప్రాముఖ్యతను వివరించారు. రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి రైతుల హక్కులు, భూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ భూ సంస్కరణలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. భూమి సునీల్ భూ భారతి చట్టం ముఖ్యాంశాలను వివరించారు. నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వ చర్యలను వివరించారు. ఈ సందర్భంగా స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు భూ భారతి చట్టం ప్రాముఖ్యతను వివరించారు. ఈ చట్టం ద్వారా భూ రికార్డుల నిర్వహణ సులభతరం అవుతుందని, భూ హక్కుల పరిరక్షణకు ఇది ఎంతగానో సహాయపడుతుందని తెలిపారు. భూ భారతి చట్టం అమలులో ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులు తమ భూములపై పూర్తి హక్కులను పొందేందుకు ఈ చట్టం ఎంతగానో సహాయపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ కుమార్ సింగ్, ఆర్డీవోలు, ఎమార్వోలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు, రైతు సోదరులు, యువ నాయకులు, యువ రైతులు, మహిళ రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ సినిమా
బుధవారం 29
జనవరి 2025


## అఖండ-2 నుంచి ప్రగ్యా అవుట్

ఇక మ్యాటర్ ఏంటంటే.. ఈ సినిమా నుంచి ప్రగ్యా జైస్వాల్ తప్పుకుంది. ఆమె స్థానంలోకి సంయుక్త మీనన్ వచ్చింది. ఈ మధ్యే బాలయ్యతో కలిసి ఓ గోల్డ్ యాడ్ చేసింది సంయుక్త. అలాగే ఆయనతో కలిసి ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కు కూడా వచ్చింది. బహుశా ఆ పరిచయంతోనే అఖండ 2 హీరోయిన్ రేసులో సంయుక్త ముందుంది. అయితే సంయుక్త రావడం వరకు ఓకే కానీ బాలయ్యతో ఇప్పటికే రెండు సినిమాలు చేసిన ప్రగ్యా జైస్వాల్ ఈ సినిమా నుంచి తప్పుకోవడమే అందరికీ ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇప్పటికే అఖండతో పాటు మొన్నొచ్చిన డాకు మహారాజ్‌లోనూ ప్రగ్యా నటించింది. బాలయ్యతో ఈమెది బ్లాక్‌బస్టర్ జోడీ కూడా. ఇంత రిలేషన్ ఉన్నా ఎందుకు సినిమా నుంచి తప్పుకుంది అనేది అర్థం కాని విషయం చాలా మందికి. అసలు ఈమె తప్పుకుందా లేదంటే తప్పించారా అనే అనుమానాలు కూడా ఉన్నాయి. అయితే తనకు తానుగా అఖండ 2 నుంచి ప్రగ్య బయటికి వచ్చిందని తెలుస్తుంది.





## తొలిసారి సీనియర్‌తో..

సోషల్ మీడియాలో ఎప్పటికపుడు కొత్త కొత్తగా ట్రెండీ లుక్‌లో మెరిసిపోతూ అభిమానులు, ఫాలోవర్లకు నిద్రపట్టకుండా చేస్తుంది మలబారు సోయగం మాళవిక మోహనన్. ఈ బ్యూటీ ప్రస్తుతం గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్‌తో కలిసి రాజాసాబ్ సినిమాలో నటిస్తుందని తెలిసిందే. తొలిసారి తెలుగులో నటిస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి. తాజాగా ఈ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ బ్యూటీ కెరీర్‌లో తొలిసారి ఓ సీనియర్ హీరోతో రొమాన్స్ చేసేందుకు రెడీ అయింది. మాళవిక మోహనన్ మాలీవుడ్ స్టార్ యాక్టర్ మోహన్‌లాల్ హృదయపూర్వంలో హీరోయిన్‌గా ఫైనల్ అయిందని ఇండస్ట్రీ సర్కిల్ సమాచారం. మాళవిక మోహనన్ ఓ సీనియర్ హీరోతో రొమాన్స్ చేయడం ఇదే తొలిసారి కావడంతో సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఫ్యామిలీ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని సత్యన్ అంథిక్కడ్ డైరెక్ట్ చేస్తున్నాడు.

## లిప్‌లాక్‌తో.. రెచ్చిపోయింది



స్టార్ హీరోయిన్ పూజా హెగ్డేకు ప్రస్తుతం బ్యాడ్ లక్ నడుస్తుంది. ఈ అమ్మడు చేసిన సినిమాలని వరుసగా డిజాస్టర్ గా నిలిచాయి. సినిమాలు ఫ్లాప్ అయ్యాయి కానీ పూజా క్రేజ్ మాత్రం అక్కడా తగ్గలేదు. తెలుగులో తక్కువ సమయంలోనే తోపు హీరోయిన్ గా మారింది ఈ పొడుగుకాళ్ల సుందరి. నాగ చైతన్య ఒక లైలా కోసం సినిమాతో మొదలు పెట్టి చివరిగా వచ్చిన రాదే శ్యామ్ సినిమా వరకు ఈ అమ్మడు తన నటనతో అందంతో కవ్వించింది. కాగా ఈ అమ్మడు తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో సినిమాలు చేసి మెప్పించింది. అయితే గతకొంతకాలంగా ఈ అమ్మడికి కాలం కలిసి రావడం లేదు. చేసిన సినిమాలన్నీ దారుణంగా నిరాశపరిచాయి. ఒక్క భాషలో కాదు ఆమె నటించిన అన్ని బాషల సినిమాలు డిజాస్టర్ అయ్యాయి. దాంతో ఈ అమ్మడికి అవకాశాలు తగ్గాయి. ఇప్పుడు యంగ్ బ్యూటీస్ క్రేజీ ఆఫర్స్ అందుకుంటున్నారు. దాంతో ఇప్పుడు పూజా కూడా స్పీడ్ పెంచాలని నిర్ణయించుకుంది. ఇప్పటికే తమిళ్ లో ఓ సినిమా హిందీలో ఓ సినిమాను లైనప్ చేసింది. అంతేకాదు ఈసారి డోస్ పెంచి తన అందంతో ప్రేక్షకులను కట్టిపడేయడానికి రెడీ అవుతుంది. ఇప్పటికే ఈ అమ్మడు తన గ్లామర్ తో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది. కాగా ఇప్పుడు ఓ రొమాంటిక్ సినిమాలో రెచ్చిపోయిందని తెలుస్తుంది. పూజగా తమిళ్ లో దళపతి విజయ్ సరసన ఓ సినిమా చేస్తుంది. అలాగే హిందీలో షాహిద్ కపూర్ తో కలిసి ఓ సినిమా చేస్తుంది. దేవా అనే టైటిల్ తో వస్తున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ సినిమాలో పూజా రొమాంటిక్స్ సీన్స్ లో రెచ్చిపోయి నటించిందని తెలుస్తుంది. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు సర్టిఫికేట్ ఇచ్చింది. సినిమాలో రొమాంటిక్ సీన్స్, బోల్డ్ డైలాగ్స్, అసభ్యకరమైన సన్నివేశాలు ఉండటం పై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసిందని తెలుస్తుంది. ఇక ఈ సినిమాలో లిప్ లాక్స్ కు కొదవే లేదు అని తెలుస్తుంది. సినిమాలో మొత్తంగా ఆరు లిప్ లాక్స్ ఉంటాయని తెలుస్తుంది. అంతే కాదు షాహిద్ కపూర్–పూజాహెగ్డే మధ్య ఈ లిప్ లాక్ సీన్ ఓ రేంజ్ లో ఉండటంతో ఆ సీన్ ను సెన్సార్ బోర్డు తొలగించాలని సూచిందని తెలుస్తుంది. మొత్తానికి పూజా రొమాంటిక్ సీన్స్ లో రెచ్చిపోయి నటించిందట. మరి ఈ సినిమా పూజకు ఎలాంటి హిట్ ఇస్తుందో చూడాలి.

## వాడు నా ఫ్రెండ్

టాలీవుడ్‌లో సక్సెస్ ఫుల్ దర్శకుడిగా దూసుకుపోతున్నాడు అనిల్ రావిపూడి. ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాల హవా నడుస్తున్న విషయం తెలిసిందే.. కానీ ఈ యంగ్ డైరెక్టర్ మాత్రం ఆ సినిమాల జోలికి పోకుండా తాను నమ్ముకున్న కథతో లోకల్ గానే ఓ రేంజ్ లో హిట్స్ అందుకుంటున్నాడు. ఇక రీసెంట్ గా విక్టరీ వెంకటేష్ తో సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు అనిల్. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ ఈ సినిమా కోసం థియేటర్స్ దగ్గర క్యూ కడుతున్నారు. ఇప్పటికీ ఈ సినిమా హౌస్ ఫుల్ బోర్డ్స్ తో కలలకాలాడుతుంది. ఇక అనిల్ అసిస్టెంట్ డైరెక్టర్ నుంచి దర్శకుడిగా మారిన తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నాడు. అనిల్ గతంలో ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఆ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ కమెడియన్ సప్తగిరి తనకు బెస్ట్ ఫ్రెండ్ అని చెప్పారు. అంత బెస్ట్ ఫ్రెండ్ కు తన సినిమాలో ఎందుకు ఛాన్స్ ఇవ్వలేదో కూడా చెప్పారు అనిల్. సప్తగిరి ఫోన్ చేసి తన సినిమాలో ఒక్క సీన్ రెండు సీన్స్ అయితే నేను చేయను అని అంటాడు. సరే రా ఫుల్ లెన్త్ క్యారెక్టర్ నీకు తగ్గది దొరికితే చేద్దాం లే అని నేను అన్నాను. కానీ ఇప్పటి వరకు అది కుదరలేదు. అదే వాడు ఒకటి రెండు సీన్స్ అయినా పర్లేదు అంటే.. వాడికి కోసం ఓ మంచి కామెడీ సీన్స్ చేసేవాడిని అని సరదాగా చెప్పుకొచ్చారు అనిల్. అలాగే సప్తగిరి నేను చాలా క్లోజ్ ఫ్రెండ్స్ అసిస్టెంట్ డైరెక్టర్స్ గా ఉన్నప్పటి నుంచి మేము మంచి ఫ్రెండ్స్ అని అనిల్ తెలిపారు.





# ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టాలి

- తెలంగాణ మీడియా పాలసీ ప్రకటించాలి
- ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం

**వరంగల్ వాయిస్, జనగామ :** రాష్ట్ర ఆవిర్భావంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించిన చిన్న పత్రికలు (స్థానిక పత్రికల) సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగొని కోరారు. అదే విధంగా ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎంపానెల్మెంట్ ప్రక్రియను వెంటనే చేపట్టి రుణభారంతో బతుకులీడుస్తున్న పాత్రికేయులను ఆదుకోవాలన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ అధ్యకతన బుధవారం జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగొని ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలోనూ అలాగే ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకురావడమే కాకుండా వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తున్న చిన్న పత్రికల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. గత ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చినప్పటికీ ఒక్కటి కూడా అమలుకు నోచు కోలేదన్నారు. వందలాది చిన్న పత్రికలు ఎంపానెల్మెంట్ లేక ప్రభత్వ ప్రకటనలు రాకపోవడంతో ఆయా పత్రికల యాజమాన్యాలు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారన్నారు. చిన్న పత్రికల గురించి అన్నీ విషయాలు తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి తెలంగాణ అస్తిత్వాన్ని నిలబెట్టాలన్నారు. అదే విధంగా చిన్నపత్రికలకు ఆర్థిక సహాయ ప్యాకేజీలను ప్రకటించాలని ఆయన కోరారు.

అలాగే తెలంగాణ మీడియా పాలిసీని ప్రకటిండంతోపాటు తెలంగాణ ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పురుషోత్తం నారగొని కోరారు. తెలంగాణ భూమి పుత్రులైన పాత్రికేయులకు మాత్రమే ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు. వారు తమ జీవితాన్ని పత్రికా రంగానికి అంకితం చేసి, ప్రజల గొంతుకగా నిలుస్తున్నారన్నారు . అలాగే జర్నలిస్టు స్కీమ్ లలో యూనియన్ల పాత్రను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీవీస్ జెయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న యూనియన్లు జర్నలిస్టుల సంక్షేమం కోసం కాకుండా తమ వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితమయ్యాని ఆరోపించారు. అలా కాకుండా తాము ఒక ప్రత్యామ్నాయ జర్నలిస్టు ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చూట్టామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రావుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### జనగామ జిల్లా కమిటీ..

ఈ సందర్భంగా జనగామ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారుడిగా చీల కిరణ్ కుమార్, గౌరవ అధ్యక్షుడిగా ఎం.శివకుమార్, జిల్లా అధ్యక్షుడిగా ఉప్పలంచి నరేందర్, ప్రధాన కార్యదర్శిగా బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కోశాధికారిగా కొన్నే ఉపేందర్, ఉపాధ్యక్షులుగా గంగిశెట్టి మహేష్ కుమార్, గుడికందుల కృష్ణ, చిటుకుల ఆంజనేయులు, వల్లాల మధు, సహాయ కార్యదర్శులుగా జి.ప్రవీణ్ కుమార్, పి.రాజు, గోవర్ధన్, సాగర్, కార్యవర్గ సభ్యులుగా చెల్లోజు నవీన్ చారి, పోచంపల్లి రజిత శ్రీనివాస్, గన్ను కార్తిక్, చిటుకుల అశోక్, ఓంకార్, సల్ల రవీందర్, ఎండి అఫ్రోస్, రమేష్ యాదవ్, మహిపాల్, తుంగ కౌశిక్ తదితరులు ఎన్నికయ్యారు.

# ఆ రిజిస్ట్రేషన్ తో నాకు సంబంధం లేదు

- కావాలని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు
- సుప్రీంకోర్టు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** అజాంజాహి మిల్లు కార్మిక భవన్ కూల్చివేతకు, రిజిస్ట్రేషన్ కు, తనకు ఎటువంటి సంబంధం లేదని సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాపై దుష్ప్రచారం చేస్తున్న సీఐటీయూ నాయకులు ఇనుముల శ్రీనివాస్, ఇఫ్టూ నాయకులు ఆరెల్లి కృష్ణ, నున్న అప్పారావు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు బి.రమాదేవి, కంపెల్లి ప్రవీణ్, పౌర హక్కుల జిల్లా కార్యకర్త బండి దుర్గా ప్రసాద్, గద్దల సంజీవ, శ్యామ్ తదితరుల దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ఆ స్థలం అమ్మిన వారిని కాని కొన్న వారిని కాని నేను ప్రత్యక్షంగా, పరోక్షంగా ఏనాడు కలువలేదన్నారు.. మాట్లాడలేదు.. దానితో నాకు ఎటువంటి సంబంధం లేదన్నారు. 2002లో అజాంజాహీ మిల్లులో ఒకటే స్కీమ్ లో పదవి విరమణ చేసిన 451 మంది కార్మికుల ఇండ్ల స్థలాల కేటాయింపులో కేవలం 134 కార్మికులకు మాత్రమే కేటాయించడం, మిగతా 318 కార్మికులకు 23సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వాలు ఇండ్ల స్థలాలు కేటాయించకుండా అన్యాయం చేసిన కేసును స్వయంగా హైకోర్టు నుంచి సుప్రీం కోర్టు వరకు తీసుకెళ్ళి 24 ఫిబ్రవరి 2023న అంతిమ తీర్పు తెచ్చానన్నారు. కుడా కొన్న మిల్లు స్థలంలో (ఓ సిటీలో) 33 ఎకరాల స్థలం లేక పోవడంతో మా సిటీలో 33.5 ఎకరాలను 318 మంది కార్మికులకు కేటాయించిందన్నారు. ఇప్పటికే 270 మందికి పైగా పట్టాలు కూడ తీసుకున్నారన్నారు. ఇంకా 28 మంది తల్లి, తండ్రులు చనిపోయిన కార్మికుల పిల్లలకు పట్టాలు ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. 318 మందిలో దాదాపు 300 కార్మికులకు స్థలాలు దక్కుతున్నాయి. కేవలం 9 మంది కార్మికులు మాత్రమే పట్టాలు తీసుకోలేదు. కానీ ఆజాంజహి మిల్లు కార్మికుల నాయకుల పేరుతో వాస్తవ విషయాలకు విరుద్ధంగా నా మీద దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. గత 23 సంవత్సరాలుగా ఈ మిల్లు కార్మికులతో ఎలాంటి సంబంధంలేని, న్యాయపోరాటంలో జరిగిన వాస్తవాలు తెలుసుకోకుండా సుదీర్ఘ కాలం న్యాయస్థానంలో పోరాడి కార్మికులకు న్యాయం చేసిన తనపై దుష్ప్రచారాన్ని మానుకోవాలని హితవు పలికారు. ఇంకోసారి ఇటువంటి తప్పుడు ఆరోపణ చేస్తే తీవ్ర చర్యలు ఉంటాయని చిక్కుడు ప్రభాకర్ ప్రకటించారు.












# ఎజెండా 23 అంశాలు

- అభివృద్ధి పనులకు రూ.65.80 కోట్లు
- బల్దియా కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం
- ఎక్స్ ఆఫీషియో మెంబర్ గా కడియం కావ్య ప్రమాణ స్వీకారం
- పట్టణ రైతులకూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా : మంత్రి కొండా సురేఖ

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహా నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం బుధవారం మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల మరణించిన మాజీ ప్రధాని స్వర్గీయ డాక్టర్ మన్ మోహన్ సింగ్ కు కౌన్సిల్ సంతాపం తెలిపి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ 23 ఎజెండా అంశాలు, రూ. 65.80 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. అనంతరం వరంగల్ లోక్ సభ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యను బల్దియా ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా కమిషనర్ ప్రమాణ స్వీకారం చేయించారు. బల్దియా పరిధిలోని విలీన గ్రామ పేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా అమలుకు కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ మాట్లాడుతూ వరంగల్ మహా నగర సమగ్రాభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నిధుల వరాల జల్లు కురిపించారన్నారు. రూ.6,100 కోట్లు మంజూరు చేయడం వరంగల్ నగర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిందన్నారు. బల్దియాలో గతంలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.187 కోట్లు మంజూరు చేశారన్నారు. కౌన్సిల్ సమావేశంలో ప్రతి కార్పొరేటర్ తమ సమస్యలు తెలిపే విధంగా అవకాశం కల్పించామని, వారి డివిజన్ కు చెందిన సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఇటీవల ప్రతి డివిజన్ కు అభివృద్ధి కొరకు రూ.30 లక్షలు పార్టీలకతీతంగా అన్ని డివిజన్ లకు కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి డివిజన్ కు నిధుల లభ్యతను బట్టి అభివృద్ధి నిమిత్తం నిధులు మంజూరు చేయాలని మేయర్ ను కోరడం జరిగిందన్నారు.

నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంతో సమానంగా వరంగల్ మహా నగర సమగ్రాభివృద్ధికి గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం, ఏ మంత్రి చేయని విధంగా కనివినీ ఎరుగని రీతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత నవంబర్ 19 న వరంగల్ మహానగరంపై నిధుల వరద పారించారన్నారు. వరంగల్ నగరాభివృద్ధికి సుమారు రూ.6,100 కోట్లు మంజూరు చేయడం వరంగల్ నగర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాలన్నారు. వరంగల్ నగరాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దుటకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఎస్.టి.పి అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టం ఏర్పాటు చేయుటకు రూ.4,100 కోట్ల నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు. ఉత్తర తెలంగాణలో వ్యాపార వాణిజ్య కేంద్రంగా



బాసిల్లుతున్న వరంగల్ మహానగరం నుంచి విమాన రవాణా సేవల పునరుద్ధరణకు సీఎం రేవంత్ రెడ్డి భూసేకరణ కోసం రూ. 205 కోట్ల నిధులు కేటాయించడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీలు బసవరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, డిప్యూటీ మేయర్ రిజ్వాన మసూద్ షమీం, కార్పొరేటర్లు, అధికారులు హాజరయ్యారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com